విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

ఏపీఆర్జేసీలో 'కొమ్మారెడ్డి' ప్రతిభ

విశాలాంధ్ర-బంటుమిల్లి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన ఏపీఆర్జేసీ పరీక్ష ఫలితాల్లో స్థానిక కొమ్మారెడ్డి విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారని కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కులు డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ఫలితాలలో శొంఠి వెంకట దినేష్ కార్తిక్ 232వ ర్యాంకు, బండి షణ్ముఖ వెంకట్ 282వ ర్యాంకు, వెంట్రపాటి కీర్తన 364వ ర్యాంకు, మేకా బాలసుబ్రహ్మణ్యం 1067వ ర్యాంకు, ఏకుల నాగ వెంకట కార్తిక్ 1712వ ర్యాంకు, రెండు వేల లోపు ఇద్దరు విద్యార్థులు ర్యాంకులు సాధించరాని ఆయన వివరించారు. శొంఠి వెంకట దినేష్ కార్తిక్, మేకా బాలసుబ్రహ్మణ్యం మొదటి కౌన్సెలింగ్‌లో ఎంపిక కాగా, మిగత విద్యార్థులు రెండో కౌన్సెలింగ్‌లో ఎంపికయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-గన్నవరం: కేసరపల్లి గ్రామంలో పలివేటి సుబ్బారావు, లేటు వారి భార్య, పలవేటి నతరాజుగుప్త లేటు వారి భార్య, పలవేటి మలికార్జునరావు, వారి భార్య జ్ఞాపకార్థం మజ్జిగ పంపిణీ చేశారు. డీ వెంకటేశ్వరవు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'భూ హక్కు'పై అభ్యంతరాలు తెలపండి

విశాలాంధ్ర-బంటుమిల్లి: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న భూ హక్కు భూ రక్ష పథకంపై అభ్యంతరాలు ఉంటే రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేయాలని కొర్లపాడు గ్రామపంచాయతీ కార్యదర్శి శివకుమారి శుక్రవారం తెలిపారు. ఈ నెల 12, సోమవారం మండల పరిధిలోని కొర్లపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు గ్రామ సభ కార్యక్రమం నిర్వహిస్తామని శివకుమారి తెలిపారు. ఈ గ్రామసభకు జగనన్న భూ హక్కు భూ రక్ష పథకం పరిశీలన ప్రత్యేకాధికారి, డిప్యుటీ తహశీల్దారు చేబోయిన దుర్గాంజనేయులు పాల్గొంటరన్నారు. గ్రామంలోని భూ యజమానులు, గృహ యజమానులు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించే గ్రామసభలో పాల్గొని అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా ప్రత్యేకాధికారి అందజేయాలని గ్రామ కార్యదర్శి శివకుమారి గ్రామస్తులకు తెలియజేశారు.

'నెమ్మాని'కి సత్కారం

విశాలాంధ్ర-కూచిపూడి: స్థానిక శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా గురువారం బాధ్యతలు చేపట్టిన నెమ్మాని శేష సాయి కుమార్‌ను కూచిపూడి అగ్రహార యువత సత్కరించింది. ఈయన హయాంలో ఈ విద్యా సంవత్సరంలో నిర్వహించే పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత శాతం సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. నిన్నటి వరకు ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన చినముత్తేవి జిల్లా పరిషత్ పాఠశాలలో ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన పదో పరీక్షల పబ్లిక్ పరీక్షలలో నూరు శాతం ఉత్తీర్ణతకు చేసిన కృషి అభినందనీయమని, అదే తరహాలో కూచిపూడి హైస్కూల్ని కూడా తీర్చిదిద్దాలని వారు ఆకాంక్షించారు. ఆ పాఠశాల పేరెంట్స్ మానిటరింగ్ కమిటీ కో-ఆప్షన్ సభ్యులు, గ్రామ పంచాయతీ రెండో వార్డు సభ్యులు కావూరి పూర్ణచంద్ర శర్మ, శ్రీ బాలా త్రిపుర సుందరి గ్రంథాలయ పాలకులు వైవీ ఫణికుమార్, తెలుగు మాస్టారు జమ్మలమడుగు శ్రీనివాసరావు, గ్రామస్తులు మహంకాళి సత్య శ్రీనివాస్, జోశ్యుల పవన్ కుమార్, మహంకాళి ఫణికుమార్ తదితరులు పాల్గొని ఆయన అభినందించి శాలువాతో సత్కరించారు.

12న మెగా విత్తన మేళా

విశాలాంధ్ర-ఘంటసాల: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంవారి వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవరణంలో ఈ నెల 12న మెగా విత్తన మేళా నిర్వహిస్తున్నట్లుగా కృష్ణాజిల్లా, ఘంటశాల కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. పీ శ్రీలత తెలిపారు. గుంటూరులో ఈనెల 12న జరగనున్న మెగా మేళాలో వివిధ పంటలకు సంబంధించిన మేలైన విత్తనాలు ప్రదర్శించడంతో పాటు విక్రయాలు కూడా చేపట్టనున్నారని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వరిలో ఎంటీయూ 1061, 1224, 1262, 1293, 1318, 1156, 1075, 1271 వంటి మార్టేరు రకాలు, బీపీటీ 5204, 2270, 2295, 2782, 2595, 2411, 2846, 2841 వంటి బాపట్ల రకాలు చౌడును తట్టుకునే ఎంసీఎం 100, 125 వంటి మచిలీపట్నం రకాలు నెల్లూరుకు చెందినా ఎన్ఎల్ ఆర్ 34449 రకాలు అమ్మకానికి లభిస్తాయన్నారు. మినుములో ఎల్ బి జి 752, 787, 904, 932, 884, జిబిజి - 1, టి బి జి 104, 129 పెసరలో, 460, 607, 574, తో పాటు ఐ పి ఎం 2-14 రకాలు, శనగలో ఎన్ బి జి 452, 810, 857, 119, 776, 49 రకాలు వేరు శనగలో కదిరి, లేపాక్షి, ధరణి, దీరజ్, నిత్య హరిత, నారాయణి, విశిష్ట, కదిరి-6, నువ్వులో వైఎల్ఎం-66, రాగిలో వకుళ, శ్రీ చైతన్య, వేగావతి, ఇంద్రావతి, రకాలు కొర్రలో ఎస్ఐఎ 3156, రేనాడు, మహానంది రకాలు జొన్నలో ఎన్ టి జె 5 వంటి రకాలు లభ్యమవుతాయని డా. పి. శ్రీలత తెలుపుతూ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర పెదపారుపూడి: మండలంలో విద్యుత్ మరమ్మతులు చేయుచున్నందున శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సంఫరా నిలుపుదల చేయనున్నట్లు గుడివాడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర-ఘంటసాల: గ్రంథాల యాలు విజ్ఞాన భాండాగారాలను జాతి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కైతేపల్లి దాస్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కొడాలి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధి కారి ఎం సుబ్బారావు ఆధ్వర్యంలో వేసవి శిక్షణా శిబిరం నిర్వహించారు. శిక్షణ శిబిరంలో పాల్గొన్న దాస్ విద్యార్థులకు నీతి కథలను బోధించడం విద్యార్థులకు గ్రంథాలయాల యొక్క ఉపయోగాలు గురించి విద్యార్థులందరూ ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి వార్తాపత్రికలు చదవాలని దాని ద్వారా ప్రపంచంలో ఎక్కడ ఏం జరుగుతుందో తెలుసుకోవచ్చు అని గ్రంథాలయంలో ఉన్న వివిధ రకములు పుస్తకాలు చదవడం వలన జ్ఞానం పెంచు కోవచ్చునని విద్యార్థు లకు సూచించడం జరిగినది అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలను నిర్వహిం చారు. ఆయనతోపాటు విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు జే లక్ష్మీపతి పాల్గొన్నారు.

శీపూడి రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-గుడివాడ: గుడివాడ రూరల్ మండలంలోని శీపూడి శివారులోని కాశీపూడిలో ఈ నెల 11వ తేదిన హెూమం, 12వ తేదిన రామలయంలో రాముడు సీత, లక్ష్మణుడుల విగ్రహాలను ప్రతిష్టస్తునట్లు మాజీ బ్యాంక్ డైరెక్టర్, మాజీ సర్పంచ్ గంజా విజయకుమార్ వితరణతో ఏర్పాటు చేస్తునట్లు మాజీ సర్పంచ్ గుంజా నారాయణ శనివారం ఒక ప్రటనలో తెలిపారు. 11వ తేది ఆదివారం కాశీపూడిలోని రామాలయంలో హెూమం, 12వ తేదిన నూతనంగా ఏర్పాటు చేస్తున్న రాముడు, సీత, లక్ష్మణుడు విగ్రహాల ప్రతిష్ఠ, సాయంత్రం అన్నసమారధన నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు. ఈకార్యక్రమలను ప్రతి ఒక్కరు పాల్గొన్ని రాముల వారి ఆశీస్సులు పొందలని కోరారు.

టిడ్కో ఫ్లాట్ల పంపిణీ వాయిదా సిగ్గుచేటు

విశాలాంధ్ర-గుడివాడ: చీటి పాటల మాదిరిగా టిడ్కో ఫ్లాట్ల ప్రారంభోత్సవాన్ని ఒకటోసారి, రెండోసారి, మూడోసారి అంటూ వాయిదాలు వేస్తున్న కొడాలి నాని ఎందుకు ఆఖరి నిమిషంలో వాయిదా వేశారో చెప్పాలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు కష్టం, వెంకయ్యనాయుడు సహకారంతో ఇంత పెద్ద ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసుకుందన్నారు. ఎంత కాలం పేద ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నావు కొడాలి నాని నీకు నిజంగా మాట మీద నిలబడి వ్యక్తి వైయితే వెంటనే రాజీనామ చేయాలన్నారు. వైసిపి ప్రభుత్వానికి టిడ్కో ఇల్ల లబ్ధిదారుల ఉసురు తగులుతుందన్నారు. నాలుగేళ్లుగా కళ్ళు కాయలు కాసెలా ఎదురుచూస్తున్న పేదలను ఇంత మోసం చేస్తారా అని ప్రశ్నించారు. నేనెంత చెబితే జగన్‌కు అంతే అంటూ సొల్లు కబుర్లు చెప్పే కొడాలి నాని ఇప్పుడేం సమాధానం చెబుతాబున్నారు. టిడిపి హయాంలో 80శాతం పూర్తి చేసిన ఇల్లను ఇప్పటికీ ఇవ్వలేకపోతున్నారని ఎదేవా చేశారు. వైసీపీ నాయకుల మాటాలు నమ్మి అధికారులు మోసపోవద్దున్నారు. ప్రజలు ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించలని, మరో 9నెలలు ఓపిక పడితే, సీఎం హెూదాలో చంద్రబాబు చేతుల మీదుగా ఫ్లాట్లను అప్పగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పొట్లూరి వెంకటకృష్ణారావు, పంద్రాజు సాంబయ్య, చింతల ప్రసాద్, జబీన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాణిక్యరావు పుట్టినరోజు

విశాలాంధ్ర-గుడివాడ: టీడీపీ రాష్ట్ర నాయకుడు పిల్లి మాణిక్యరావు పుట్టినరోజును పిల్లి మాణిక్య రావు యువసేన నాయకుడు బనంపూడి సురేష్ అధ్వర్యంలో శనివారం రాజేంద్రనగర్, రైలేపేట, సత్యనారాయణపురంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ ఎస్సీసెల్ అధికార ప్రతినిధి మద్దాల ఇసాక్, నాయకులు కాటూరి శ్రీనివాసరావు, చాట్ల ప్రేమ్, దీకాల దలీప్, గద్దం రాజేష్ పాల్నొన్నారు.

టీడీపీతోనే భవిష్యత్ గ్యారంటీ

విశాలాంధ్ర-పెడన: భవిష్యత్తు గ్యారంటీ టీడీపీతోనే సాధ్యమని రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు అన్నారు. శుక్రవారం వేణు స్వగృహంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలనలో పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు పెరగటం వల్ల ప్రజానికం తీవ్ర కష్టాలు పడుతున్నారని అన్నారు. ఒక్కొక్క కుటుంబం పై సుమారు 2.4 లక్షల కేవలం నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదల వలన అదనపు భారం పడుతుందన్నారు. విద్యుత్ రేట్లను 7 సార్లు పెంచిన ముఖ్యమంత్రి జగన్ అని, బాదుడు లేదని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో నెలకు 300 రూపాయలు వస్తే వైసిపి ప్రభుత్వం హాయంలో వెయ్యి రూపాయలు వస్తుందని అన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాలలో ఇంటి పన్ను, చెత్త పన్ను, రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు, ఆర్టీసీ చార్జీల పెంపు ఇలా అనేక రూపాల్లో పన్నులు పెంచి ఒక్కొక్క కుటుంబంపై 1,60,000 వరకు అదనపు భారం ఈ జగన్ ప్రభుత్వం మోపిందని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో అత్యంత నాణ్యతతో కూడిన పనులు పోలవరం ప్రాజెక్ట్ 70 శాతం పూర్తి అయితే వైసిపి ప్రభుత్వం హాయంలో గడిచిన నాలుగేళ్లలో కేవలం ఒక్క శాతం మాత్రమే పనులు జరిగినప్పటికీ వాటి నాణ్యత లోపం వలన ఉపయోగం లేకుండా పోయిందని వేణుగోపాలరావు అన్నారు. ఇదేమని ప్రశ్నించిన ప్రతిపక్షాలను, పత్రికలను అణగదొక్కి, తప్పుడు కేసులు బనాయిస్తూ, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న సైకో జగన్ పోవాలి సైకిల్ రావాలి అనే నినాదంతో ప్రజల వద్దకు వెళ్లి వైసిపి అరాచక పాలన వివరిస్తామన్నారు. వైసిపి పాలనలో దెబ్బతిన్న మహిళలు, నిరుద్యోగులు, యువత, రైతాంగం, అనేక రంగాల్లో ఉన్న ప్రజానీకం, ప్రజానీకానికి మేలు చేసే తెలుగుదేశం పార్టీ ఆదరించాలని వేణుగోపాలరావు కోరారు

రాష్ట్రంలో విద్యుత్ చార్జీల దోపిడీ

విశాలాంధ్ర-మచిలీపట్నం: జగన్మోహన్ రెడ్డి పాలనలో కరెంటు కోతలతో, మరోవైపు బిల్లుల షాకులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని టీడీపీ నాయకులు గొర్రెపాటి గోపీచంద్ విమర్శించారు. శుక్రవారం మచిలీపట్నం నియోజకవర్గం టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యే సమయానికి ఈ రాష్ట్రంలో 22 మిలియన్ల విద్యుత్ లోటు ఉండి, రోజుకు 9 నుండి 12 గంటలు విద్యుత్ కోతలు ఉంటే, చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన రెండు నెలల్లోనే తన అనుభవం తో విద్యుత్ కోతలే లేకుండా చేయడమే కాకుండా రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా చేశారు. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ఏడు సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై 18 వేల 093 కోట్ల భారాన్ని వేశారన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో దాదాపు రూ.16 వేల కోట్లు భారం మోపితే,2014 నుండి 2019 వరకూ టీడీపీ ప్రభుత్వం, ఒక్క రూపాయి కూడా ప్రజల నుండి ఇంధన సర్దుబాటు చార్జీలను వసూలు చేయకుండా ప్రభుత్వ మే భరిస్తే వాటిని ఇప్పుడు వైసిపి ప్రభుత్వం యూనిట్ కు 0.27 పైసలు వంతున వసూలు చేస్తుంది అన్నారు. విద్యుత్ టారిఫ్ కాకుండా అదనంగా ట్రుఅఫ్ ఛార్జీలు, ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో ప్రతి యూనిట్ కు అదనంగా 90 పైసలు బిల్లులో వేసి వసూళ్లు జరుగుతోందన్నారు. టీడీపీ మచిలీపట్నం నగర కార్పోరేషన్ అధ్యక్షుడు ఎండి ఇలియాస్ పాషా, కృష్ణా జిల్లా టీడీపీ ప్రచార కార్యదర్శి, పీవీ ఫణి కుమార్ పాల్గొన్నారు.

మహాసభ విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-కూచిపూడి: జులై 7న నిర్వహించే మాదిగల జన జాగృతి మహాసభ లను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ శుక్రవారం పామర్రు నియోజకవర్గంలోని మువ్వలో ఎంఆర్పిఎస్ నేతలు గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ కన్వీనర్, కో కన్వీనర్ ల ఆధ్వర్యంలోకృష్ణా జిల్లా ఎమ్మార్పీఎస్ కన్వీనర్ కొల్లూరి రామాంజనేయులు మాదిగ పిలుపు మేరకు, పామర్రు నియోజకవర్గం కన్వీనర్ కనగాల వెంకటరత్నం మాదిగ, కో కన్వీనర్ సికిందర్ మాదిగ మరియు సీనియర్ నాయకులు గురిందపల్లి అబ్రహం మాదిగ మరియు మొవ్వ ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తిరుగుతమాదిగ ల ను మరో ఉద్యమానికి సన్నద్ధం చేసేందుకు పర్యటిస్తు వచ్చేనెల 7న విజయవాడ జరిగే జన జాగృతి మహాసభకుమాదిగ లు తరలి రావాలని, పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా మాదిగ లు కలిసి జింఖానా గ్రౌండ్స్ లో జరిగే జన జాగృతి మహా సభకురాష్ట్రం నలుమూలల నుండీ ఎమ్మార్పీఎస్ నేతలు, మాదిగ సామాజిక వర్గీయులు, మాదిగ అనుబంధ సంఘాలు అధిక సంఖ్యలో హాజరు అయ్యి ఈ కార్యక్రమం ను విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకుల తోపాటు పామర్రు నియోజకవర్గ శ్రేణులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన రద్దు... నాని చేతకానితనం

విశాలాంధ్ర-గుడివాడ: గుడివాడలో సీఎం పర్యటన రద్దు కావడం వైసిపి ప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శనమాని జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్ అన్నారు. శనివారం స్థానిక జనసేన కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన వాయిదా పడటం గుడివాడ మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని అపజయానికి నాంది అన్నారు.పేద ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నా గృహాల పట్టాలు అంద చేయకపోవడం బాధాకరమన్నారు. సియం పర్యటన పేరు చెప్పి ఎంతో ప్రజాధనాన్ని వృధా చేశారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు బ్యానర్లు కడితే గంటలో తీసేసి మున్సిపాలిటి అధికారులు ఇప్పుడు ఏమి చేస్తున్నారన్నారు. తక్షణమే గుడివాడ పట్టణాన్ని బ్యానర్లు జెండాలు తీసి శుభ్రం చేయాలని డిమాండ్ చేశారు. అతి త్వరలో లబ్ధిదారులకు పట్టాలు అందజేయకపోతే జనసేన పోరాటం చేస్తామని హెచ్చారించారు. కొదమాల గంగాధర్, సుంకర వెంకట్, కోసూరి ఆంజనే యులు, మజ్జి శ్రీనివాసరావు, వెంకటరమణ, సాయన రాజేష్, విశ్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు బాగుచేయండి మహాప్రభో...!

విశాలాంధ్ర-పమిడిముక్కల: వీరంకిలాకు నుండి కూచిపూడి వెళ్ళాలంటే నరకం చూస్తున్నామని ప్రధాన రహదారి అధ్వాన్నంగా తయారైందని తమరు ప్రత్యక్షంగా చూసే ఉంటారని అగినపర్రు గ్రామస్తులు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్‌కు తమ గోడు విన్నవించారు. శుక్రవారం అగినపర్రులో గడప గడపకు కార్యక్రమంలో మాట్లాడుతూ సీఎం జగన్ ఎన్నికలలో ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేస్తున్నారని మహిళలకు రుణ మాఫీ ఆసరా చేయూత వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని పేదలకు జగనన్న గృహాలు ఏర్పాటు చేయటం ద్వారా మనకు మరల మన జగనన్నే ముఖ్యమంత్రి కావాలని కోరుకోవాలన్నారు. మండల వైసీపీ కన్వీనర్ యలమంచిలి గణేష్ బాబు, అక్కినేని సతీష్, మామిళ్ళపల్లి సర్పంచ్ ఆముదాలపల్లి సుబ్రహ్మణ్యం, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత పండ్ల మొక్కల పంపిణీ

విశాలాంధ్ర-మచిలీపట్నం: పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని ఎల్ఐసీ ఆఫ్ ఇండియా సీనియర్ డివిజనల్ మేనేజర్ డి.సుధాకర్ బాబు అన్నారు. సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కోనేరు సెంటర్లో ఏర్పాటు చేసిన మెగా ఉచిత పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని సుధాకర్ బాబు ఆర్కే ఫౌండేషన్ అధినేత బండి రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్ బాబు మాట్లాడుతూ ఇంటికి ఒక మొక్క నాటడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితులు ఎదుర్కొన్న భారతదేశం నేడు పర్యావరణ పరిరక్షణపై అందరూ దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఆర్కే ఫౌండేషన్ అధినేత బండి రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటాలని, భావితరాలకు చెట్ల ఆవశ్యకత ఎంతో ఉందని అన్నారు. సహాయ ఫౌండేషన్ లీగల్ సెల్ చైర్మన్ లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ గత ఏడాది సుప్రీంకోర్టు న్యాయమూర్తి జాస్తి చలమేశ్వర్ చే ఐదువేల మొక్కలు పంపిణీ చేయడం జరిగిందని, నేడు ఆర్కే ఫౌండేషన్ అధినేత బండి రామకృష్ణ మరియు మచిలీపట్నం చెందిన ప్రవాస భారతీయుడు షఫీ ఆర్థిక సహాయ సహకారాలతో 5 వేల పండ్ల మొక్కలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. సహాయ ఫౌండేషన్ చైర్మన్ ఉస్మాన్ భాష జన్మదిన పురస్కరించుకుని అతిధులు ఉస్మాన్ భాషను సన్మానించారు. మచిలీపట్నం స్టార్ కాలేజీ, వాగ్దేవి కాలేజీ, ఆర్కే కాలేజీకి చెందిన విద్యార్థులకు, మచిలీపట్నం ప్రజలకు కోనేరు సెంటర్ లో జామ, సపోటా, వాటర్ ఆపిల్, సీతాఫలం,మామిడి, రామఫలం, నేరేడు,అంజిరా, మొసగా, పలు రకాల మొక్కలు ను పంపిణీ చేశారు. విద్యార్థులు కోనేరు సెంటర్ నుండి రేవతి సెంటర్ వరకు ర్యాలీగా నినాదాలు చేస్తూ పర్యావరణ పరిరక్షణ కోసం అందరు కృషి చేయాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం క్యారీ కవర్ల వాడదని ప్లాస్టిక్ ని నివారించాలని కూడా కోరారు. రేవతి సెంటర్ లో విద్యార్థులు సహాయ ఫౌండేషన్ ప్రతినిధులు మొక్కలతో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం రూరల్ సీ.ఐ వీరయ్య గౌడ్, సమీర్,ఉస్మాన్ భాష,తోట ప్రసాద్, తరుణ్, మైఖేల్, ఎల్ఐసి మార్కెటింగ్ మేనేజర్ శివ నాగ ప్రసాద్, ఎల్ఐసి మేనేజర్ శివశ్రీ, ఎల్ఐసి ప్రతినిధి మోహన్ రావు, జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, %దీ.జ% సంఘం నాయకురాలు నూర్జహాన్, తోకల రమేష్, అలీ, నరేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహనుండాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్: ప్రభుత్వ పథకాలపై సమగ్ర అవగాహన ఉండాలని నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ కేవీ.సత్యవతి పేర్కొన్నారు. నగర పాలక సంస్థ సర్కిల్-3 పరిధిలోని 6, 18 డివిజన్లలోని అన్ని సచివాలయాలను అడిషనల్ కమిషనర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయాలలోని ఇనస్పెక్షన్ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిష్టరులతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. అనంతరం సచివాలయాల్లో జరుగుతున్న పౌర సేవలను, సంక్షేమ పథకాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెండింగులో ఉన్న సేవలను గడువులోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని సచివాలయాల కార్యదర్శులకు సూచించారు. ఎస్‌డీజీ సర్వే, భూహక్కు సర్వే, ఏపీ సేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, సూచించిన యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని తెలిపారు. స్పందన, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు, నాడు - నేడు పనుల పురోగతి, ఆస్థి పన్ను, యూజర్ చార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని, తమకు నిర్దేశించిన పన్నుల వసూళ్ళ లక్ష్యాలను గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. జగనన్న కాలనీ లే అవుట్ల నిర్మాణం పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అమెనిటీస్ కార్యదర్శులను ఆదేశించారు. సచివాలయ వ్యవస్థ ముఖ్య ఉద్దేశమైన ఇంటివద్దకే సేవలు అదించే కార్యక్రమంలో భాగంగా 13వ తేదిన 18వ డివిజన్‌లో జరుగు జీఎస్‌డబ్ల్యూఎస్ ప్రత్యేక కార్యక్రమంలో ప్రజలు అందరూ పాల్గొని వారికి అందని కుల, ఆదాయ ధృవపత్రాలు, సేవలు, పథకాలపై ఉన్న సమస్యల గురించి తెలుసుకోవచ్చని తెలిపారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు అందరూ ఈ ప్రత్యేక కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్-3 కృష్ణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల ధర్నా విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కంచికచర్ల: ఈనెల 15వ తేదీన విజయవాడ అలంకార్ ధర్నా చౌక్ వద్ద ఏర్పాటుచేసిన భవన నిర్మాణ కార్మికుల ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని పలు గ్రామాలలో ఎన్టీఆర్ జిల్లా బిల్డింగ్ కన్ స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ సభ్యులు శుక్రవారం కరపత్రాలు పంపిణీ చేశారు. యూనియన్ నాయకులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో భవన నిర్మాణ రంగంలో 26 రకాల వృత్తుల్లో రెండు లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు నిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. సంక్షేమ బోర్డు నుండి 2019 వరకు పనిచేస్తూ ప్రమాదాల బారిన పడ్డ కార్మికులకు, సహజ మరణాలకు, అట్లాగే మహిళా కార్మికులకు డెలివరీలకు, అనారోగ్య పాలైన కార్మికులకు, నష్టపరిహారాలు ఆర్థిక సహాయాలు అందజేస్తుంటే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు వస్తున్నాయి కాబట్టి సంక్షేమ పథకాల అవసరం లేదని 1214 సర్క్యులర్ ను ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు రాకుండా నిలిపివేసిందని అన్నారు. జీవో నెంబర్ 17 ప్రవేశపెట్టి కార్మికుల సంక్షేమానికి ఖర్చు పెట్టవలసిన డబ్బులు ప్రభుత్వం దారి మళ్ళించడం అన్యాయమని ఆయన అన్నారు. నిర్మాణ సామాగ్రి ధరలు విపరీతంగా పెరిగిపోయిన రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేయని పరిస్థితి ఏర్పడిందని తమ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రితో మాట్లాడే అవకాశాన్ని కల్పించాలని కోరుతూ, జిల్లాలో ఆరుగురు ఎమ్మెల్యేలకు, ఉప ముఖ్యమంత్రి, కార్మిక శాఖ మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డికి వినతి పత్రాలు సమర్పించిన ఏ ప్రజా ప్రతినిధి భవన నిర్మాణకార్మికులపై కనికరం చూపలేదని అన్నారు. జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనలో వినతి పత్రం ఇద్దామని వెళితే అరెస్టులు చేసిన పరిస్థితిని ఎదుర్కొన్నామని భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్క రించాలని విజయవాడ ధర్నా చౌక్ వద్ద ధర్నా ద్వారా కార్మికుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఉద్దేశంతో ఎన్టీఆర్ జిల్లా బిల్డింగ్ కన్ స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో విజయవాడ అలంకార్ ధర్నా చౌక్ వద్ద ధర్నా కార్యక్రమం జూన్ 15వ తారీఖున ఉదయం 10. గంటలకు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లాలో ఉన్న భవన నిర్మాణ కార్మికులందరూ ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మికుల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే భవన నిర్మాణ కార్మికులందరం కలిసి ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

వృద్ధాశ్రమ ట్రస్ట్ ప్రారంభం

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: పట్టణ సమీపంలోని కే అగ్రహారం గ్రామంలో ఏర్పాటు చేసిన మహంకాళి వెంకటేశ్వర్లు (సిద్ధాంతి), ఈశ్వరమ్మ వృద్ధాశ్రమ ట్రస్ట్ నూతన నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య , మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బారావుతో కలిసి ప్రారంభించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, జేఆర్సి విద్యా సంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ పెనుగొండ వెంకట్ రాజీవ్, మహంకాళి రామలింగేశ్వర రావు, వీరవల్లి కిరణ్ కుమార్, పసుమర్తి తాండవ కృష్ణ, పబ్బతి సత్యనారాయణ, మహంకాళి అక్షర కృష్ణ, అత్తులూరి వెంకటేశ్వర్లు, రాయపూడి కుమార్, మద్దుల జయప్రకాష్, స్వామి బుధజనపాల్, కోట పురుషోత్తం,కూకుట్ల శివశేషగిరి రావు, డోగుపర్తి వెంకటేశ్వరరావు శ్రీరాం వెంకటేశ్వర జయరామ్ లు పాల్గొన్నారు. వృద్ధులతోపాటు అనాధలకు ఆశ్రయం కల్పించి ఉచిత వసతి, భోజన సౌకర్యాలను కల్పిస్తామని ట్రస్ట్ ప్రతినిధి మహంకాళి రామలింగేశ్వరరావు తెలిపారు. వృద్ధాశ్రమం సేవలను వినియోగించుకోవాలన్నారు.

రాజీపడే ప్రసక్తే లేదు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: స్థానిక చెరువు బజార్ నందు ఊర చెరువు అభివృద్ధి పనులలో భాగంగా 560 మీటర్ల పైగా ఏర్పాటుచేసిన గ్రిల్స్ తో కూడిన ప్రహరీ గోడ నిర్మాణ పనులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను పరిశీలించారు.ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తే లేదని అన్నారు,నేడు జగనన్న పాలనలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ప్రగతి పథంలో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు,దానిలో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్ళేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు,మొదటగా 5 కోట్ల రూపాయల వ్యయంతో హైదరాబాదులోని ట్యాంకుబండ్ మాదిరిగా ఖమ్మంలోని లకారం పార్క్ వలె పట్టణంలోని చెరువును కేంద్రంగా సుందరీకరిస్తున్నామన్నారు.దానిలో భాగంగా చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్,గ్రీనరీ,బోటు షికారు, లైటింగ్ తదితర హంగులతో సుందరవనంగా తీర్చిదిద్దుతామని తెలిపారు,తద్వారా జిల్లాలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా జగ్గయ్యపేటను సుందరీకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సాదుపాటి రాజు, తన్నీరు నాగేంద్ర,దువ్వల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గేదెను ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-తిరువూరు: మండలంలోని చింతలపాడు వద్ద గురువారం రాత్రి గేదె ఢీకొని ద్విచక్ర వాహన చోదకుడు మృతి చెందాడు. సెక్టార్-1 ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా మహబూబాబాద్ కు చెందిన ఆళ్ళకుంట వెంకట మల్లు (40) భార్య, కుమారుడితో కలిసి తిరువూరు నుంచి ద్విచక్ర వాహనంపై గంపలగూడెం మండలం చింతలనర్వ వెళ్తుండగా చింతలపాడు గుర్రపు వాగు వద్ద గేదెను ఢీకొన్నారు. వెంకట మల్లు అదుపు తప్పి రోడ్డుపై పడిపోగా తలకు దెబ్బ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. తిరువూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పెనుగంచిప్రోలుకు బస్సు సర్వీస్

విశాలాంధ్ర-తిరువూరు: తిరువూరు నుంచి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెనుగంచిప్రోలుకు ప్రతి ఆదివారం బస్సు సర్వీస్ నిర్వహిస్తున్నట్లు తిరువూరు ఆర్టీసీ డిపో మేనేజర్ వేణు తెలిపారు. ఉదయం 6:30 గంటలకు తిరువూరులో ఈ బస్సు బయలుదేరి గంపలగూడెం, పెనుగంచిప్రోలు, మధిర మీదుగా జగ్గయ్యపేట చేరుతుందని, తిరిగి 9:45 నిమిషాలకు బయలుదేరి 12: 45కు తిరువూరు చేరుకుంటుందని తెలిపారు. మళ్ళీ మధ్యాహ్నం సర్వీస్ తిరువూరులో 1:30కి బయలుదేరి పెనుగంచిప్రోలు మీదుగా జగ్గయ్యపేట వెళ్లి తిరిగి 4:45 కి బయలుదేరి తిరువూరు సాయంత్రం 7:45 గంటలకు చేరుకుంటుందని డిఎం తెలిపారు. ఈ అవకాశాన్ని తిరువూరు ప్రాంత ప్రజలు వినియోగించవలసిందిగా కోరారు.

హిమాలయా సరికొత్త ఉత్పత్తులు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): హిమాలయ వెల్‌నెస్ కంపెనీ రూ.2 సాచెట్ రూపంలో రెండు కొత్త షాంపూలను ప్రవేశపెట్టినట్లు హిమాలయ వెల్‌నెస్ కంపెనీ పర్సనల్ కేర్ జీఎం సుశీల్ గోస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కొత్త లాంచ్ ఎక్కువ మంది ప్రజలకి అందుబాటులో ఉండటానికి, మార్కెట్లో దాని వ్యాప్తిని పెంచడానికి బ్రాండ్ యొక్క ప్రయత్నంలో భాగమన్నారు. ఇవి సమర్థవంతమైన జుట్టు సంరక్షణ పరిష్కారాలను అందించడానికి జాగ్రత్తగా ఎంపిక చేయబడతాయన్నారు.

ఏపీలో అంపత్ కార్యక్రమాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రాష్ట్రంలో తమ కార్యక్రమాలను విస్తరిస్తూ, అమెరికన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాథాలజీ అండ్ లేబొరేటరీ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ (అంపత్) ఇటీవల నగరంలోని రామచంద్ర నగర్‌లోని పున్నయ్య - వజ్రమ్మ కాంప్లెక్స్‌లో ల్యాబ్‌ను ప్రారంభించింది. కొత్తగా ప్రారంభించబడిన, విశాలమైన ఈ రోగనిర్ధారణ కేంద్రంలో 2500 కంటే ఎక్కువ పరీక్షల యొక్క సమగ్ర జాబితాను అందిస్తుంది. అత్యంత అనుభవజ్ఞులైన పాథాలజిస్టుల పర్యవేక్షణలో నిర్వహించబడే ఈ ల్యాబ్‌లో క్లినికల్ బయోకెమిస్ట్రీ, హెమటాలజీ, ఫ్లో సైటోమెట్రీ, క్లినికల్ పాథాలజీ, సెరోలజీ, ఇమ్యునాలజీ, మైక్రోబయాలజీ, సైటాలజీ, హిస్టోపాథాలజీ, ఇమ్యునోహిస్టోకెమిస్ట్రీ, మాలిక్యులర్ డయాగ్నసిస్, ఎన్‌జిఎస్, సైటోజెనెటిక్స్ తదితర అంశాల్లో డయాగ్నస్టిక్ పరీక్షలను అందిస్తారు.

ఇండియా షూటింగ్ టీమ్‌కు తమన్యు ఎంపిక

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: ద నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో త్రివేంద్రంలో జరుగుతున్న కుమార్ సురేంద్రసింగ్ మెమోరియల్ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ది ఇండియన్ అకాడమీ ఆఫ్ షూటింగ్ స్పోర్ట్స్, తాడిగడపకు చెందిన 11 సంవత్సరాల షూటర్ తమన్యు ఎంపికైనట్లు ది ఇండియన్ అకాడమీ ఆఫ్ షూటింగ్ స్పోర్ట్స్ డైరెక్టర్ మరియు చీఫ్ కోచ్ నాగిశెట్టి సుబ్రహ్మణ్యేశ్వర రావు తెలిపారు. శిరంగి 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ పీప్సైట్ విభాగంలో 603.9 పాయింట్స్ సాధించి, వచ్చేనెలలో జరగబోయే ఐదవ, ఆరవ ఇండియా షూటింగ్ టీం సెలక్షన్ ట్రయల్స్‌కు యూత్ విభాగంలో అర్హత సాధించినదన్నారు. తమన్యు, ఫిడిజి స్కూల్ యందు 6వ తరగతి పూర్తి చేసింద న్నారు. తమన్యు ఎంపికపై స్కూల్ యాజమాన్యం అభినందనలు తెలిపింది.

ముగిసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: రాష్ట్ర క్రీడాప్రాధికర సంస్థ వారి ఆదేశాల మీదకు జిల్లా కలెక్టర్ గారి ఉత్తర్వుల ప్రకారం జిల్లా క్రీడాప్రాధికార సంస్థ, ఎన్టీఆర్ జిల్లాలో 24 క్రీడాంశాలలో 50 వేసవి క్రీడాశిక్షణా శిబిరాలు శుక్రవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ జిల్లా క్రీడాప్రాధికార పంస్థ సియిఓ యు. శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ యస్.ఎ. అజీజ్‌లు హాజరయ్యారు. ఈ సమ్మర్ కోచింగ్ క్యాంపులను వేసవి శెలవులలో క్రీడాకారులు సద్విని యోగిం చుకున్నారన్నారు. అదేవిధంగా పిల్లలు అందరిని రోజు రెగ్యులర్ కోచింగ్‌కు వచ్చి మీరు నేర్చుకున్న క్రీడను ఇంకా బాగా మెరుగు పరుచు కోవాలన్నారు. అనంతరం క్రీడాకారులకు సమ్మర్ కోచింగ్ క్యాంపు సర్టిఫికెట్స్ అందజేశారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఎన్టీఆర్ జిల్లా ఫుట్‌బాల్ కోచ్ అజయ్ కుమార్, కోచెస్, పేరెంట్స్, ప్లేయర్స్ పాల్గొన్నారు.

యువకుడి అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు.ఈ ఘటన శుక్రవారం విజయవాడ పాయకాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వాంబేకాలనికి చెందిన అలుగులు సాయి గణేష్(21) పెయింటింగ్ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. గతంలోనే తల్లిదండ్రులు చనిపోవడంతో అతని సోదరుడు రూప్‌కుమార్ వద్ద ఉంటున్నాడు. అయితే ఇటీవల వివాహం చేయాలని సోదరుడితో చెప్పాడు. మద్యం మనేస్తే రెండేళ్లలో వివాహం జరిపిస్తామని అన్నయ్య అన్నాడు. ఈకోణంలో వివాహం కావడం లేదని మనస్థాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పాయకాపురం పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాసమస్యలపై పోరాటాలకు సిద్ధమవ్వాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపు

విశాలాంధ్ర-విజయవాడ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక, వినాశకర పాలనతో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ప్రజలపు పట్టిపీడిస్తున్న సమస్యల పరిష్కారం దిశగా ఉధృతమైన పోరాటాల నిర్వహణకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ దిశానిర్దేశం చేశారు. విజయవాడలోని దాసరి భవన్‌లో జరిగిన సీపీఐ ఎన్టీఆర్ జిల్లా నిర్మాణ సబ్ కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ చార్జీలు, మున్నెన్నడూ లేనంతగా పెరిగిపోయి బ్రతుకు భారంతో ప్రజలు సతమతమవుతున్నారని చెప్పారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేక అన్నదాతల ఆవస్థలు వర్ణాతీతం అన్నారు. నిధుల కొరతతో పోలవరం ప్రాజెక్టుట సహా రాష్ట్రంలోని అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణాలు పడకేశాయని చెప్పారు. టిడ్కో, జగనన్న ఇళ్లు అసంపూర్తిగా లబ్దిదారులకు ఎండమావులుగా మారాయన్నారు. దశాబ్దాలు గడుస్తున్నా పేదల సాగులో ఉన్న భూములకు పట్టాలివ్వకపోవటం, యువతకు నిరుగ్యో సమస్య, మహిళలకు రక్షణ లేకపోవటం, అశాస్త్రీయ పాఠాంశ్యాలతో విద్యారంగాన్ని భ్రష్టు పట్టించటం లాంటి చర్యలకు పూనుకుంటున్నారని తెలిపారు. విశాఖ ఉక్కు పరిశ్రమతో సహా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయటం, లాంటి అనేక ప్రజా వ్యతిరేక దుష్ట పాలనలను ఎండగడుతూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ఐక్య ప్రజాపోరాటాలకు సంసిద్ధులు కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడుతూ జిల్లాలో పార్టీని, ప్రజాసంఘాల నిర్మాణాన్ని పటిష్టపచుకుంటూ బలోపేతమైన ప్రజా ఉద్యమాలను నిర్వహించాలన్నారు. ఆగస్టులో బాపట్లలో జగురనున్న వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలను అన్ని విధాలా జయప్రదం చేయాలన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు, జిల్లాలో ప్రజలెదుర్కొంటున్న ప్రధాన సమస్యలనను వివరించి పోరాట వ్యూహాలను వివరించారు. జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్, విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, జిల్లా నాయకులు తూము కృష్ణయ్య, బుడ్డి రమేష్‌లు ప్రసంగించారు. ఈ నెల 17న జిల్లా సమితి సమావేశం, 27, 28 తేదిలలో జిల్లా స్థాయి రాజకీయ తరగతులను విజయవాడలో నిర్వహించాలని సమావేశం నిర్ణయించటం జరిగింది.

సిటీ బస్సులు పునరుద్ధరించాలి

సీపీఐ నగర కార్యదర్శి జీ కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): నగరంలో స్కూల్స్, కాలేజీలు ప్రారంభం కానున్నాయని మిల్క్ ప్రాజెక్టు నుంచి చిట్టినగర్, కేటీ రోడ్డు, పంజా సెంటర్ మీదుగా సిటీ బస్సులను పునరుద్ధరించాలని సీపీఐ నగర కార్యదర్శి జీ కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో గణపతి రావు రోడ్డు చేపల మార్కెట్ వద్ద శుక్రవారం జరిగిన నిరసన కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి జీ కోటేశ్వరావు పాల్గొని మాట్లాడుతూ రెండేళ్లుగా చిట్టినగర్ నుంచి నెహ్రూ బొమ్మ సెంటర్ రోడ్డు విస్తరణ నిర్మాణ పనులు కోసం సిటీ బస్సు రాకపోకలను దారి మళ్లించిన విషయం మనందరికీ తెలిసిందేనని గుర్తు చేశారు. ఈ రోడ్డు విస్తరణ పనుల కారణంగా మిల్క్ ప్రాజెక్టు నుండి చిట్టినగర్, పంజా సెంటర్, మీదగా కాలేశ్వరం మార్కెట్‌కు వెళ్లవలసిన బస్సులను, చిట్టినగర్ నుంచి సొరంగం ద్వారా చెరువు సెంటర్ నుంచి కుమ్మరిపాలెం సెంటర్ మీదుగా కాళేశ్వరావు మార్కెట్‌కు దారి మళ్లించడం వల్ల ప్రయాణికులకు కష్టమైనప్పటికీని ఈ రెండేళ్లు కష్టాన్ని, ఆర్థిక నష్టాన్ని, సమయ భారాన్ని భరిస్తూనే ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పాతబస్తీలో అత్యధిక జనాభా కలిగిన ఈ ప్రాంత నిరంతరం రద్దీగా ఉంటుందని, ఒకవైపు కొత్తూరుతాడేపల్లి, అప్పారావుపేట వైపు నుండి, మరోవైపు సొరంగం కొండ అవతలి భాగం కబేల సెంటరు, సితార సెంటర్ ప్రాంతాల నుండి చిట్టినగర్ మీదుగా నిత్యం ప్రయాణికులు కాలేశ్వరం మార్కెట్, వస్త్రలత, బంగారపు కొట్లు బజార్, శివాలయం సెంటర్ ప్రయాణికులు తమ కుటుంబ అవసరాల నిమిత్తం వస్తూ ఉండటం వలన నిత్యం రద్దీగా ఉంటుందన్నారు. కనుక ప్రయాణికుల ఇబ్బందులు గమనించి స్కూల్స్ కాలేజీలు ప్రారంభ సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దారి మళ్లించిన బస్సులను పూర్తయిన రోడ్డుకు ఒక వైపైన గతంలో మాదిరిగానే మిల్క్ ప్రాజెక్టు నుండి చిట్టినగర్ కే. టీ. రోడ్ ,పంజాసంటర్ మీదుగా కాలేశ్వరం మార్కెట్ కు బస్సులను పునరుద్ధరణ చేయాలని కోరారు. గణపతి రోడ్డున గత నెల రోజులుగా పనులు ప్రారంభించి 90 శాతం పూర్తి చేసినందుకు అభినందనలు తెలుపుతూ, పూర్తయిన రోడ్డు లో బస్సులు పునరుద్ధించేందుకు అధికారులు పరిశీలించి అనుమతించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడయ్య, కార్యవర్గ సభ్యులు కొట్టు రమణారావు,డివిజన్ పార్టీ కార్యదర్శులు ఉప్పలపాటి శివప్రసాద్ రాజు, బోరా రామకృష్ణ, పగిడి కత్తుల రాము, మురుగేషన్ రాము, దాసిన నారాయణరావు,పార్టీ నాయకులు గాడి రాము పిట్టా అప్పారావు, అంజూరి సూరిబాబు,భార్గవ్ మహిళ సమైక్య నాయకులు దుర్గాసి రమణమ్మ, చింతాడ పార్వతి ,బంక ఝాన్సీ లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై నిరంతర పోరు

విశాలాంధ్ర-కంకిపాడు: ఉపాధ్యాయ సంఘాలు ఎన్ని ఉన్నా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడేది ఒక రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) మాత్రమేనని సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి పీకా ఇమ్మానియేలు అన్నారు. ఎస్టీయూ 77వ ఆవిర్భావ దినోత్సవం స్థానిక ఎస్టీయూ భవన్‌లో శుక్రవారం నిర్వహించారు. సంఘ జిల్లా అధ్యక్షుడు మండవ వెంకట శ్రీనివాస్ ఎస్టీయూ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంఘ విశిష్టతను వివరించారు. నాయకులు ప్రభాకర్‌రావు, ఇంటూరి నాగేశ్వరరావు, బాల మోహన్ గాంధి, వై. శ్రీనివాసరరావు, పామర్తి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

యువకుల హల్‌చల్

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: అడిగిన డబ్బులు ఇవ్వలేదని రౌడీషీటర్ పై బీరు సీసాలతో ముగ్గురు కలిసి దాడి చేశారు. ఈ ఘటన శుక్రవారం విజయవాడ మాచరం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మొగల్ రాజ్‌పురానికి చెందిన పితాని వెంకన్న(35) బార్‌కు వెళ్తున్న సమయంలో అదే ప్రాంతానికి చెందిన ముగ్గురు యువకులు వెంకన్న అడ్డగించి డబ్బులు అడిగారు. ఇవ్వలేదని కారణంగా బీరు సీసాలతో దాడి చేశారు. గ్రంధాలయం ప్రాంతానికి చెందిన సాయికుమార్(27) పాలప్యాకెట్ కోసం రోడ్డు పై వెళ్తున్న సమయంలో ఈ యువకులే అడ్డగించి డబ్బులు అడిగారు. ఇవ్వలేదని కారణంగా రాయి తీసుకుని చితకబదారు. గాయలైన బాధితులు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారు.

ఉమెన్స్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



విశాలాంధ్ర విజయవాడ: ఉమెన్స్ వెల్ఫేర్ ఫౌండేషన్ చైర్మన్ తోకల రాజేష్ బాబు ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు సహాయ సహకారాలతో విజయవాడ బెంజ్ సర్కిల్లో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది పేదలు స్వచ్ఛందంగా వచ్చి అన్న పానీయములు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఉమెన్ వెల్ఫేర్ ఫౌండేషన్ చైర్మన్ రాజేష్ బాబు మాట్లాడుతూ మండుటెండల్లో ఆకలితో అలమటించే పేదలకు ఆహారాన్ని అందించడంలో చాలా సంతృప్తి ఉందని దాదాపు 500 మంది వరకు తమ సంస్థ ద్వారా వారికి ఆహారాన్ని అందించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ సమాజంలో ఉన్న పేదవారిని ఆదుకోవడంలో ముందుకు రావాలని ఆయన కోరారు. ఉమెన్ వెల్ఫేర్ ఫౌండేషన్ అన్ని వర్గాల ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతుందని ఆయన తెలియజేశారు. కార్యవర్గ సభ్యులు పి రాధికతో పాటు ఉమెన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొని పేదలకు అన్నదానం అందించడంలో సహాయ సహకారాలు అందించారు.

లోడర్ పై నుండి పడి ఒక వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని రాళ్ల క్వారీలోని క్రషర్‌లో జరిగిన ప్రమాదంలో గాయపడిన వ్యక్తి హాస్పిటల్లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మహబూబ్ నగర్ కు చెందిన భీముడు అనే వ్యక్తి రాళ్ల క్వారీల సమీపంలో ఉన్న క్రషర్ లో పనిచేస్తుండగా శుక్రవారం ఉదయం లారీలో లోడింగ్ చేస్తున్న సమయంలో లోడర్ పై నుండి ప్రమాదవశాత్తు జారీ క్రింద పడ్డాడు. హుటాహుటిన స్థానికులు భీముడును విజయవాడ హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై సుబ్రహ్మణ్యం తెలిపారు జరిగిన ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన అన్నారు.

యూబీఐ నుంచి మెగా అవుట్ రీచ్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: ఖాతాదారులకు మరింతగా చేరువయ్యేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యుబిఐ) మెగా అవుట్ రీచ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు, విజయవాడ రీజనల్ మేనేజర్ మువ్వల శ్రీధర్ చెప్పారు. విజయవాడ రీజియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జనరల్ మేనేజర్ వికాస్ కుమార్ హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ సేవలను మెరుగుపరుస్తున్నామని, ఖాతాదారుల అవసరాలకు అనుగుణంగా ప్రస్తుత పథకాలను మార్పులు చేస్తున్నామని వికాస్ కుమార్ తెలిపారు. విద్యారుణాలు అందించడంలో యుబిఐ ముందజలో ఉందని విజయవాడ జోనల్ మేనేజర్ నవనీత్ కుమార్ చెప్పారు. ప్రతిభగల విద్యార్థులకు అతి తక్కువ వడ్డీ రేట్లతో సులభతర షరతులతో రూ. 40 లక్షల వరకు రుణాలను అందిస్తున్నారని వివారించారు. ఎంఎస్ఎంఇ రుణాలు అతి తక్కువ వ్యవధిలో మంజూరు చేస్తున్నట్లు శ్రీధర్ చెప్పారు. అనంతరం సుమారు రూ.8 కోట్ల విలువైన ఎంఎస్ఎంఇ. గృహ-విద్య రుణాలకు సంబంధించిన సాంక్షన్ పత్రాలను ఖాతాదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఏజిఎమ్లు, ఎవిఎస్ మూర్తి, హరీష్, వివిధ శాఖల మేనేజర్లు 150 మంది ఖాతాదారులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతమ్మకు వడ్డాణం సమర్పణ



విశాలాంధ్ర-పెనుగంచి ప్రోలు: శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానానికి పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం అలవాల గ్రామ వాస్తవ్యులు తాడిపర్తి. గుర వారెడ్డి కుటుంబ సభ్యులు సుమారు రూ.46 వేల విలువచేసే450 గ్రాముల వెండి వడ్డాణం విరాళంగా ఆలయ అధికారులకు శుక్రవారం అందజేశారు. ఆలయ వేద పండితులు, పూజారులు ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

పాదయాత్ర జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు: కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 12వ తేదీన విజయవాడ నుండి మంగళగిరి వరకు జరుగు పాదయాత్రను జయప్రదం చేయండి అన్ని రైతు సంఘం నాయకులు గోడ పత్రిక శుక్రవారం విడుదల చేశారు. కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు మండల కేంద్రంలో కౌలు రైతుల పాదయాత్ర గోడపత్రిక ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో 30 లక్షల కుటుంబాలకు పైగా ఉన్న కౌలు రైతులకు 2019 పంట సాగు దారుల చట్టం ప్రకారం గుర్తింపు కార్డు మంజూరుకు భూ యజమాని సంతకం తప్పనిసరి అనే నిబంధనలతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో చట్టంలో మార్పులు చేసి కౌలు రైతుకు సులభంగా గుర్తింపు కార్డు మంజూరు చేయాలని, పంట ఋణాలు, రాయితీ ఎరువులు విత్తనాలు, పంట నష్టపోతే పరిహారం నేరుగా కౌలు రైతులకే అందజేయాలని అన్నారు. గ్రామ సభలు ఏర్పాటు చేసి భూ యజమాని కౌలు రైతులతో గ్రామ సభ నిర్వహించి అర్హులైన కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఋణాలు ,బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ డిమాండ్ సాధన కోసం12 న విజయవాడ నుండి ప్రకాశం బ్యారేజీ మీదుగా మంగళగిరి సిసిఎల్ఏ కార్యాలయంకు వద్ద రాయబార పాదయాత్ర కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కౌలు రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నాగేశ్వరరావు,కౌలు రైతుల సంఘం నాయకులు ధారావత్ రాములు, కొల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

విశాలాంధ్ర-గంపలగూడెం: వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా మండలంలోని పెనుగొలను శాఖా గ్రంథాలయంలో శుక్రవారం విశ్రాంత విద్యాశాఖ అధికారి ఉమా శేషి రెడ్డి విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వం విద్య కోసం, విద్యార్థుల కోసం తీవ్రంగా కృషి చేస్తుందని దానిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పెన్సిళ్లు, స్కేల్స్, స్కెచ్ పెన్నులు, క్రేయాన్స్ ప్యాకెట్లు అందజేశారు. షిరిడి సాయి సేవ సమితి సభ్యులు నారాయణరావు. ఉపాధ్యాయులు నాగరాజు, గ్రంథాలయ అధికారి వి. జ్యోతిర్మయి, పాఠకులు ,విద్యార్థినీ, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అన్ని వర్గాలు మేలు చేయడమే ప్రభుత్వం విధి

విశాలాంధ్ర-గంపలగూడెం: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేయటమే ధ్యేయంగా సీఎం జగన్ ప్రభుత్వం పనిచేస్తోందని తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి అన్నారు. ఆయన శుక్రవారం మండలంలోని ఊటుకూరులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలన వివరించారు. ఎంపీడీవో ఎర్రమల పిచ్చిరెడ్డి, ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి, వైసీపీ నాయకులు చావా వెంకటేశ్వర రావు, ఆలపాటి ఉమామహేశ్వరరావు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన శ్రీరాం తాతయ్య

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: మహానాడు వేదికగా నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టోకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపేందుకు జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గురువారం ఉండవల్లి వెళ్లి చంద్రబాబును ప్రత్యేకంగా కలిశారు. టీడీపీ అధిష్టానం ఆదేశాల మేరకు ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని జగ్గయ్యపేట నియోజకవర్గంలో మాజీ మంత్రివర్యులు నెట్టెం రఘురాం సూచనలతో సలహాలతో ముందుకు పోతున్నట్లు రానున్న రోజుల్లో వారి సహకారంతో టీడీపీని జగ్గయ్యపేటలో అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తాతయ్య చంద్రబాబుకు తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను చురుగ్గా నిర్వహిస్తున్నందుకు ఇంచార్జ్ శ్రీరాం తాతయ్యని, నాయకులను, కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందిస్తూ, రానున్న ఎన్నికల కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ సమాయత్తం అవ్వాలని చంద్రబాబు తనకు చెప్పినట్లు తాతయ్య పేర్కొన్నారు.

ప్రమాద ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు

విశాలాంధ్ర-తిరువూరు: తిరువూరు సర్కిల్ పరిధిలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు తిరువూరు సీఐ ఆర్ భీమరాజు తెలిపారు. గతరాత్రి తిరువూరు మండలం చింతలపాడు అలుగు వాగు కల్వర్టు వద్ద ప్రమాద ఘటనా స్థలాన్ని శుక్రవారం సీఐ పరిశీలించారు. విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ కాంతి రానా టాటా ఆదేశాల మేరకు తిరువూరు సర్కిల్ పరిధిలో రోడ్ ఇంజనీరింగ్ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ఆర్ అండ్ బీ అధికారులను సమన్వయం చేసుకొని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. తిరువూరు సెక్టార్-1,2 ఎస్ఐలు సతీష్, పద్మారావు, క్రైమ్ బ్రాంచ్ ఏఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి బోరు ఏర్పాటు

విశాలాంధ్ర-తిరువూరు: తిరువూరు మండలం ఆంజనేయపురంలో రక్షిత మంచినీరు సరఫరా నిమిత్తం తాగునీటి బోరు ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ మామిడి కుటుంబ రావు తెలిపారు. జలజీవన్ మిషన్ పథకం కింద శుక్రవారం గ్రామంలోని నీటి ఎద్దడి ఉన్న ప్రాంతంలో బోరు వేయించినట్లు కుటుంబరావు తెలిపారు. ఎంపీటీసీ మామిడి కోటేశ్వరి, ఉపసర్పంచ్ భాస్కర్, వార్డు సభ్యులు రాంబాబు, లక్ష్మయ్య, షేక్ ఇమామ్. పంచాయతీ కార్యదర్శి రాయల రమేష్ నరేంద్ర, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్: పరిసరాల పరిశుభ్రత మనందరి భాధ్యతని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. స్థానిక నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయ భవనాన్ని కమిషనర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భవనానికి ముందు భాగానికి వేస్తున్న రంగులు, అక్కడ అందుబాటులోని మౌలిక సదుపాయాలు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవనం ఎంట్రన్స్‌లో జరుగుతున్న పనులను వేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయ ఆవరణలో పారిశుద్ధ్య నిర్వహణ పరిస్థితిని పరిశీలించి పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రజారోగ్య శాఖాధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి పారిశుధ్య నిర్వహణ తీరును పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించారు.

కొణతానపల్లిలో కుటుంబ డాక్టర్ కార్యక్రమం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం.సుహాసిని వివిధ ఆరోగ్య కార్యక్రమాల పర్యవేక్షణలో భాగంగా వీరుళ్ళపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొణతాలపల్లి గ్రామ హెల్త్ క్లీనిక్‌లో నిర్వహిస్తున్న కుటుంబ డాక్టర్ కార్యక్రమం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను, ఆ గ్రామంలో నిర్వహిస్తున్న ఫ్రై డే డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఆమో మాట్లాడుతూ సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని, గర్భిణీలకు, బాలింతలకు, కౌమార దశ పిల్లలందరికీ సేవలు అందించి ప్రభుత్వ లక్ష్యాంలకు అనుగుణంగా ప్రగతి సాధించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం నిర్వహణ అవశ్యకతపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కేంద్రంలో ఎంఎల్‌హెచ్‌పీ అందిస్తున్న సేవలు పరిశీలించి అందుబాటులోని మందులు, ల్యాబ్ పరీక్షలు తదితర అంశాలను సమీక్షించారు. కుటుంబ డాక్టర్ కార్యక్రమం నోడల్ అధికారి డాక్టర్ మోతీబాబు, వీరుళ్ళపాడు వైద్యాధికారి కే.నందిని, హెల్త్ క్లినిక్ సిబ్బంది పాల్గొన్నారు.

నాడు నేడు పనులపై సమావేశం

విశాలాంధ్ర- కంచికచర్ల: మండల స్పెషల్ ఆఫీసర్ డి డబ్ల్యూ సి డి పిడి జి ఉమాదేవి శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగనన్న హౌసింగ్, పనులు నాడు నేడు, పనుల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ త్వరగా పనులు పూర్తి చేయాలని పలు సూచనలు చేశారు. ఆర్డబ్ల్యూఎస్, హౌసింగ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వెలుగు ఏపీఎంలను సీసీ లకు రివ్యూ నిర్వహించారు. ఎంపీడీవో బాల శంకర్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.